క్లుప్తంగా

మరో రెండు రోజులే..

ఖమ్మంమయూరిసెంటర్: 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్నుల చెల్లింపునకు మరో రెండు రోజులే గడువు ఉందని, గడువులోగా ఆస్తి పన్నులు చెల్లించి కార్పొరేషన్ అభివృద్ధికి సహకరించాలని కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి ఒక ప్రకటనలో నగర ప్రజలకు సూచించారు. వడ్డీ రాయితీ పొందేందుకు రెండు రోజులు మాత్రమే గడువు ఉందని, పన్ను చెల్లింపుదారుల కోసం డివిజన్‌లలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో ఉదయం 7 గంటల నుంచి చెల్లింపులు చెల్లించవచ్చని, అందుకు బిల్ కలెక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. కేఎంసీ కార్యాలయంలోని కౌంటర్‌లో సిబ్బంది ఉదయం 7 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఉంటారని, ప్రజలు సద్వినియోగం చేసుకొని పన్నులు చెల్లించాలన్నారు.

యూనివర్సిటీ పీజీ కళాశాల విద్యార్థుల ప్రతిభ


సదస్సుకు హాజరైన విద్యార్థులు, అధ్యాపకులు

ఖమ్మం సహకారనగర్: వరంగల్‌లో రెండు రోజుల పాటు జరిగిన జాతీయ సదస్సుకు నగరంలోని కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాల విద్యార్థులు హాజరై ప్రతిభ కనబర్చారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చేకూరి రవికుమార్ తెలిపారు. గురు, శుక్రవారాల్లో జాతీయ సదస్సు జరగ్గా... వరంగల్‌లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డైరెక్టర్ మాదాసి కనకయ్య ఆధ్వర్యాన జరిగిన జాతీయ సదస్సులో ఖమ్మం ఉమ్మడి జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. కాగా, ఫ్రింటెక్ ఎవల్యూషన్ ఇన్ ఫైనాన్షియల్ సర్వీస్ ఇన్ ద డిజిటల్ ఏజ్ అనే అంశంపై తమ కళాశాల కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్, ఎంబీఏ విద్యార్థులు ఎస్‌కె.ఆఫ్షన్, ఎస్‌కె రుక్సానా, వై.సౌమ్య, ఎం.కృష్ణవేణి, కె.హేమచంద్ర, మధుబాబు పాల్గొని పరిశోధన పత్రాలు సమర్పించారన్నారు. వీరికి సహకరించిన కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎస్.రవిబాబు, లక్ష్మి, హరితలను ప్రిన్సిపాల్‌తో పాటు విభాగ అధిపతి డాక్టర్ టి.గోపి, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

‘సీఖో–సిఖావో’తో లంబాడీల సంస్కృతి మెరుగు


సమావేశంలో మాట్లాడుతున్న జైసింగ్ రాథోడ్

ఖమ్మం మామిళ్లగూడెం: సీఖో– సిఖావో కార్యక్రమంలో లంబాడీల సంస్కృతి, సంప్రదయాలను మెరుగుపరుచుకోవచ్చని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకుడు జైసింగ్ రాథోడ్ అన్నారు. శుక్రవారం ఖమ్మంలో జరిగిన సీఖో– సిఖావో కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో 20 కోట్ల మంది మాట్లాడే గోర్ బోలిని రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భద్రూనాయక్, రవీందర్, లచ్చిరాం, కృష్ణ, ఉపేందర్, జగదీష్, రాజశేఖర్, ఉపేంద్రబాయి, ఝాన్సీ కృష్ణవేణి, లక్ష్మి, ఉష, శివనాయక్, లాలూనాయక్, కోటేష్, నాగరాజు, రామకృష్ణ, వీరన్న, రవి, రాము తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	ఓం భీం బుష్
వినోద	టిల్లు2
సాయిరాం	గాడ్జిల్లా కింగ్
ఆదిత్య	రజాకార్
శ్రీనివాస	టిల్లు2
సుందర్	ది గోట్ లైఫ్

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	24	బచ్చలికూర	5
వంకాయ	20		20
బెండకాయ	20	పాలకూర	2
పచ్చిమిర్చి	30		10
కాకర	36	చుక్కకూర	2
బీర	36		10
దొండ	20	తోటకూర	2
పొట్లకాయ	40		10
చిక్కుడు	100	గోంగూర	2
గోరుచిక్కుడు	40		10
క్యాబేజీ	30	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	30		20
ఆలుగడ్డ	30	కొత్తిమీర	1
చామగడ్డ	46		30
క్యారెట్	36	పుదీన	1
క్యాప్సికం	70		20

-ఖమ్మం వ్యవసాయం


ఖమ్మంగాంధీచౌక్: వైరా రోడ్డులోని ఆర్సీఎం చర్చిలో సిలువధారణ


ఖమ్మంరూరల్: కరుణగిరిలో సిలువ మార్గం


నేలకొండపల్లిలో..

ఏసుక్రీస్తు సిలువ వేసిన రోజున జరుపుకునే గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలు, పట్టణాల్లోని ప్రధాన రహదారిపై సిలువను మోస్తూ భారీ ప్రదర్శన నిర్వహించారు. క్రీస్తుని పాటలు పాడుతూ.. దేవుని సిలువధారణ ఘట్టాన్ని జరుపుకున్నారు. అనంతరం ఆయా చర్చిలలో గుడ్ ఫ్రైడే విశిష్టత, మానవాళికి ఏసుక్రీస్తు చేసిన కృషి, త్యాగాలను ఫాదర్లు వివరించి దేవుని సందేశాన్ని అందించారు. ఏసు క్రీస్తు సిలువపై పలికిన ఏడు మాటల అంతరార్థాన్ని సమగ్రంగా వివరించి భక్తులకు అవగాహన కల్పించారు. ఈమేరకు క్రీస్తు వేషధారణలో చిన్నారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

– సాక్షి నెట్‌వర్క్



సిలువపై రక్షకుడు..

ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు


ఖమ్మంగాంధీచౌక్: వైరారోడ్ ఆర్సీఎం చర్చిలో ప్రార్థనలో పాల్గొన్న క్రైస్తవులు


ఖమ్మంగాంధీచౌక్: వైరారోడ్‌లోని ఆర్సీఎం చర్చిలో ఓ సన్నివేశం


నేలకొండపల్లి: చెరువుమాదారంలో..


ఖమ్మంగాంధీచౌక్: గుట్టలబజార్‌లో ర్యాలీ ఇలా..


ఖమ్మంరూరల్ : గొల్లపాడులో సిలువ మార్గానికి బయలుదేరుతున్న క్రైస్తవులు


రఘునాథపాలెం: పాటివారిగూడెంలో..


ఖమ్మంరూరల్: దానవాయిగూడెంలో ప్రదర్శనగా వస్తున్న క్రైస్తవులు


ఖమ్మంగాంధీచౌక్: చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ఫాదర్లు


రఘునాథపాలెం: కైకొండాగూడెంలో సిలువ మార్గం ఇలా..


కామేపల్లి: కొత్తలింగాలలో..


తిరుమలాయపాలెం: ఏలువారిగూడెంలో సిలువ మార్గాన్ని ఆచరిస్తున్న దృశ్యం


ఖమ్మంగాంధీచౌక్: వైరారోడ్‌లోని ఆర్సీఎం చర్చిలో క్రైస్తవుల ప్రార్థనలు

పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

నేలకొండపల్లి: స్థానిక వైద్య విధాన పరిషత్‌లో పని చేస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బందిని కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో కుటుంబపోషణ భారంగా మారిందన్నారు. ఆస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది, పేషెంట్స్ కేర్‌టేకర్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. జీతాలు చెల్లించకుండా వెట్టిచాకిరి చేయిస్తున్నారని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేస్తామని ప్రభుత్వం ప్రకటించి నేటికి అమలు చేయడంలేదన్నారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారికి బడ్జెట్ కేటాయించాలని, కాంట్రాక్ట్ లేబర్ యాక్ట్ 1970 ప్రకారం సకాలంలో వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుండెపొంగు మల్లేష్, నాయకులు చిర్రా నవీన్, కైలాసపు మాధవి, బీమాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తోట రామాంజనేయులు

సమాజ మార్పునకు ఆదర్శ వివాహాలు దోహదం



ఆదర్శ వివాహం జరిపిస్తున్న దృశ్యం

ఖమ్మంమయూరిసెంటర్: ఆదర్శ వివాహాల ద్వారా సమాజంలో మార్పు తీసుకురావచ్చని, యువత ఆడంబరాలకు పోకుండా ఆదర్శంగా వివాహం చేసుకొని సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని బీవీకే జనరల్ మేనేజర్ వై.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవనంలో డీవైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ నిర్వహిస్తున్న చేగువేరా ఆదర్శ వివాహ వేదిక ద్వారా షేక్ షరీఫ్, షేక్ ఇస్రాత్‌ల వివాహాన్ని రిటైర్డ్ టీచర్ షేక్ అఫ్జల్ అధ్యక్షతన బీవీకే జనరల్ మేనేజర్ ఆచార్యులుగా వ్యవహరిస్తూ ఈ వివాహాన్ని జరిపించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో నేటి యువత పెళ్లంటే చాలా ఆడంబరంతో చేసుకుంటున్నారని, రకరకాల ఖర్చులు పెడుతున్నారని, దీనివల్ల సమాజానికి ఉపయోగపడేది ఏమీ లేదన్నారు. ఆదర్శ వివాహం చేసుకున్న వధూవరులకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దిన్, జిల్లా నాయకులు కృష్ణ, కూరపాటి శ్రీను, రావులపాటి నాగరాజు, భూక్య ఉపేందర్, ఆర్ ప్రకాష్, పుల్లారావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

అనసూయమ్మ ఆశయాలను సాధిద్దాం

తిరుమలాయపాలెం: మండలంలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకురాలు దొండేటి అనసూయమ్మ ఆశయాల సాధనకు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని పిండిప్రోలు గ్రామంలో అనసూయమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనసూయమ్మ కమ్యూనిస్టు ఉద్యమానికి అండదండగా ఉండి ఎంతోమంది కార్యకర్తలను ప్రోత్సహించి కమ్యూనిస్టు ఆర్గనైజర్లకు తన ఇంటినే కేంద్రంగా చేసుకొని కార్యకర్తలకు సహకరించే వారని ఆమె మరణం పార్టీకి తీరని లోటని తెలిపారు. ఈ నెల 31న పిండిప్రోలులో జరిగే సంస్మరణ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను నాయకులు పప్పుల ప్రసాద్, ఉపేందర్, దొండేటి శ్రీనివాసరావు, కల్లూరి శరత్, దొండేటి నిర్మల్ రావు, పద్మనాభుల సుధాకర్, దొడ్డ లింగస్వామి, చల్లా వెంకటేశ్వర్లు, రవి, సురేష్,పాపారావు తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న పోతినేని సుదర్శన్‌రావు

మహిళలపై దాడులు అరికట్టాలి

నేలకొండపల్లి: మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఐద్వా మండల కార్యదర్శి బెల్లం లక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక రావెళ్ల భవన్‌లో నిర్వహించిన ఐద్వా మండల కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను బీజేపీ కాలరాస్తుందని ఆరోపించారు. మహిళల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకురాలు యడవల్లి సైదమ్మ, మున్నంగి లక్ష్మి, శ్యామలేటి పద్మ, నామవరపు అలివేలు, పుణ్యవతి, వీరమణి, లలిత తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఎంపీ కార్యాలయం ప్రారంభం


ఎంపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న తాండ్ర వినోద్‌రావు

ఖమ్మం మామిళ్లగూడెం: బీజేపీ ఖమ్మం ఎంపీ కార్యాలయాన్ని శుక్రవారంరాత్రి మాజీ ఎమ్మెల్సీ, తమిళనాడు సహ ఇన్‌చార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డితో కలిసి ఖమ్మం బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు ఖమ్మంలోని 14వ డివిజన్ సత్యసాయినగర్‌లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంగల సత్యనారాయణ, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, సరస్వతి, అరుణ, నున్నా రవి, రంగా కిరణ్, నాగేశ్వరావు, విజయరాజు, సుదర్శన్, శ్యామ్ రాథోడ్, శంకర్, అల్లిక అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నివాళి

కామేపల్లి: మండలంలోని తాళ్లగూడెం గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకురాలు పుచ్చకాయల భద్రమ్మ(90) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా ఆమె మృతదేహానికి సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాగం హేమంతరావు, సీపీఐ మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా నాయకురాలు ఏపూరి లతాదేవి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అధికారుల సోదాలు దారుణం..

ఖమ్మంఅర్బన్/ఖమ్మంమామిళ్లగూడెం: ఖమ్మం పట్టణ శివారులోని వెలుగుమట్ల గ్రామం వినోబా నవోదయ కాలనీలో పేద ప్రజల నివాసాల్లోకి పోలీసులు, రెవెన్యూ అధికారులు దౌర్జన్యంగా చొరబడి తనిఖీ చేయడం దారుణమని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ(ఓపీడీఆర్) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దండా లింగయ్య పేర్కొన్నారు. శుక్రవారం కాలనీలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వెలుగుమట్లలో సుమారు 62 ఎకరాల 7గుంటల భూదాన భూమి ఉందని, ఈ భూములపై గత పదేళ్లుగా కాలనీవాసులు ఇంటి నంబర్లు, కరెంట్ మీటర్లు, ఇతర సదుపాయాల కోసం పోరాటం చేస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు వినతిపత్రాలు సమర్పించినా.. స్పందించకపోవడంతో ధర్నాలు చేశారు. ఈక్రమంలో సదుపాయాలు కల్పించాల్సిందిపోయి భయపెట్టేలా తనిఖీలు చేయడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఓపీడీఆర్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి బాణాల లక్ష్మణాచారి, సహాయ కార్యదర్శి చిప్పలపల్లి వీరన్న, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కం శ్రీను, సహాయ కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న దండా లింగయ్య

కొనసాగుతున్న అమ్మవార్ల ప్రతిష్ఠ వేడుకలు


పూజలు చేస్తున్న మేయర్, కార్పొరేటర్లు


ధ్వజస్తంభానికి పసుపు, కుంకుమలతో పూజలు చేస్తున్న భక్తులు

- వేడుకల్లో పాల్గొన్న మేయర్, కార్పొరేటర్లు
- నేడు ప్రతిష్ఠ మహోత్సవం, అన్నదానం

ఖమ్మంఅర్బన్: నగరంలోని 4వ డివిజన్, కైకొండాయిగూడెం రోడ్‌లో వేంచేసియున్న శ్రీ అంకమ్మ, శ్రీ మహాలక్ష్మమ్మ, శ్రీ మద్దిరావమ్మ, ముత్యాలమ్మ, నాగేంద్రస్వామి వార్ల దేవాలయం పునఃప్రతిష్ఠా మహోత్సవంలో భాగంగా శుక్రవారం పూజలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా అర్చకులు గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్యారాధన, వాస్తుపూజ, వాస్తు హోమం, క్షీరాభిషేకం, విశేష హోమం, నవగ్రహ హోమం పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నూతనంగా నిర్మించిన ఆలయంలో అమ్మవార్లను ప్రతిష్ఠా మహోత్సవానికి బ్రహ్మశ్రీ బాదంపూడి రామలింగేశ్వరశర్మ అర్చక బృందం ఆధ్వర్యాన పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుండగా.. ప్రతిష్ఠ విగ్రహాలకు మేయర్ క్షీరాభిషేకం చేశారు. ధ్వజ స్తంభానికి భక్తులు ప్రత్యేకపూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దండ జ్యోతిరెడ్డి, నాగండ్ల కోటేశ్వరరావు, తేజావత్ హుస్సేన్, ఆలయ కమిటీ అధ్యక్షుడు కొమ్ము భాస్కర్‌రావు, ప్రధాన కార్యదర్శి సూరంశెట్టి నర్సింహారావు, కోశాధికారి గుండోజు రామాచారి, ఉపాధ్యక్షులు గాదె రాంబాబు, యలమందల రామారావు, దంతాల కేశవులతో పాటు మట్టపల్లి నాగేశ్వరరావు, దామళ్ల పాపారావు, కాటేపల్లి రమేష్‌బాబు, రెడ్డిబోయిన వెంకటేశ్వర్లు, గుగ్గిళ్ళ జనార్ధనాచారి, రెడ్డిబోయిన వరలక్ష్మి, గుంతేటి నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు మహా అన్నదానం..

అమ్మవార్ల పునః ప్రతిష్ఠ వేడుకల సందర్భంగా నేడు(శనివారం) మధ్యాహ్నం 12.18 గంటలకు ప్రతిష్ఠా మహోత్సవం అనంతరం ధ్వజస్తంభం ప్రతిష్ఠ మహా అన్నదానం ఉంటుందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.